# పెద్దపల్లి జిల్లాలో 'లంచ్ అండ్ లెర్న్'

- శ్రీకారం చుట్టిన కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్
- రంగంపల్లి మైనార్టీ బాలికల స్కూల్‌లో ప్రారంభం
- ప్రతి బుధవారం కార్యక్రమం
- నాణ్యమైన బోధన, భోజనమే లక్ష్యం

పెద్దపల్లి, డిసెంబర్ 13: సర్కారు స్కూళ్లలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం. బోధన అందించే లక్ష్యంతో పెద్దపల్లి కలెక్టర్ జిల్లాలో 'లంచ్ అండ్ లెర్న్' పేరిట వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బుధ వారం పెద్దపల్లి మండలం రంగంపల్లిలోని తెలంగాణ మైనార్టీస్ బాలికల గురుకుల స్కూల్‌లో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. బోధనా విధానం, భోజనంలో నాణ్య తపై ఆరా తీశారు. ఆసక్తికలిగిన విషయాలు, సబ్జెక్టులు, ఇష్టమైన క్రీడలు తదితర అంశాలను అడిగితెలుసుకు న్నారు. మన దేశానికే గర్వకారణంగా నిలిచిన చంద్ర యాన్- 3 ప్రాజెక్టులో పాల్గొన్న శాస్త్రవేత్తలు ప్రభుత్వ పాఠశాలలో చదివారని తెలిపారు. వారిని స్ఫూర్తిగా తీసు కొని ముందుకెళ్లాలని ఉద్బోధించారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ విజయం దిశగా సాగిపోవాలని చెప్పారు. మానసిక ప్రశాంతత కోసం మెడిటేషన్, యోగా చేయాలన్నారు. ప్రతి రోజూ కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని సూచిం చారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేందుకు లంచ్ అండ్ లెర్న్ కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. ఇక నుంచి ప్రతి బుధవారం జిల్లా అధికారులు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, తనిఖీ చేసి పాఠ శాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, సమ స్యలు, బోధన, భోజనం తదితర అంశాలపై సమగ్ర నివే దిక సమర్పిస్తారని చెప్పారు. ప్రతి విద్యార్థిపై ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చిస్తున్న విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించాలన్నారు. ప్రభుత్వం సూచిం చిన ఫుడ్ మెనూను ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టళ్లలో తప్పకుండా అమలు అయ్యే విధంగా చూడాలని అధికా రులను ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థు లపై దృష్టి సారించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థిని ప్రగతి నెల వారిగా సమీక్షించాలని, పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ

కరీంనగర్ రూరల్: డిసెంబర్ 13: కరీంనగర్ రూరల్ మండలం నగునూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో రసాయన, సూక్ష్మజీవ శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో జనవరి 23, 24వ తేదీల్లో నిర్వ హించే జాతీయ సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని బుధ వారం శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ మల్లేశ్ సంకశాల, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీహరి ఆవిష్కరించారు. సదస్సులో పాల్గొనే విద్యార్థులు వెబ్‌సైట్ https://forms.gle/cgu bcvnvej4toacg9లో రిజిస్ట్రేషన్ చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సమత, లైబ్రేరియన్ మోహన్‌రావు, జాతీయ సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎస్ సుష్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ గీతారాణి, కో-కన్వీనర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల అవగాహన ర్యాలీ


ర్యాలీని ప్రారంభిస్తున్న నిర్వాహకులు

విద్యానగర్, డిసెంబర్ 13: కేశోరామ్ ఇండస్ట్రీ బిర్లా శక్తి సిమెంట్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో వినియోగదా రుల అవగాహన ర్యాలీని బుధవారం సంస్థ రీజినల్ హెడ్ నాగ రాజు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సంస్థ బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్ వర్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ద్వారా బిర్లాశక్తి కొత్త ఉత్పత్తుల గురించి వినియోగదారులకు తెలియ జేసేలా టెక్నికల్ వాహనాలను, మార్కెటింగ్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఆర్చరీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

కొత్తపల్లి, డిసెంబర్ 13: గుజరాత్ రాష్ట్రంలో ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రణవ్‌తేజ, మధుహాసిని ఎంపికయ్యారు. విద్యార్థులను పారమిత విద్యా సంస్థల చైర్మన్ ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్‌రావు, వినోదరావు, హనుమంతరావు, ప్రధా నోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్ అభినందించారు.

**జాతీయ స్థాయి కరాటే పోటీలకు..**

కొత్తపల్లి, డిసెంబర్ 13: ఢిల్లీలో ఈనెల 15వ తేదీ నుంచి జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయి కరాటే పోటీలకు కరీంనగర్‌లోని ఆర్ఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు ఎంపికైనట్లు అకాడమీ చీఫ్ కోచ్ గౌరు రాజిరెడ్డి తెలిపారు. అండర్-17 విభాగం (50 కేజీల)లో ఆర్యన్, 55 కేజీల విభాగంలో ఎం విగ్నేష్ ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను డీవైఎస్‌వో రాజవీరు, జూడో అసోసియేషన్ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి అభినందించారు.

## 'ఎన్నికల హామీలను నెరవేర్చాలి'

తెలంగాణచౌక్, డిసెంబర్13: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి కోరారు. నగరంలోని పార్టీ కార్యా లయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

## రెనే దవాఖానకు బెస్ట్ మల్టీస్పెషాలిటీ అవార్డు


అవార్డు అందుకుంటున్న డాక్టర్ బంగారి స్వామి

విద్యానగర్, డిసెంబర్ 13: వరల్డ్ వైడ్ అచి వర్స్, న్యూఢిల్లీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరి గిన హెల్త్‌కేర్ అచీవర్స్ అవార్డ్స్-2023 కార్యక్ర మంలో రెనే దవాఖాన బెస్ట్ మల్టీ స్పెషాలిటీగా ఎంపికైంది. న్యూఢిల్లీలోని శాంగ్రీలా ఎరోస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి ఎస్పీ సింగ్‌బాగే చేతులమీదుగా రెనే దవా ఖాన చైర్మన్ బంగారి స్వామి అవార్డు అందుకు న్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు చైర్మన్ బంగారి స్వామి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఉన్నతమైన వైద్య సేవలను అందించేలా ఇలాంటి అవార్డులు ప్రోత్సాహాన్ని కలిగిస్తాయని ఆయన చెప్పారు. అవార్డు సాధించ డానికి కృషి చేసిన దవాఖాన సిబ్బందికి కృతజ్ఞ తలు చెప్పారు. ఇక్కడ కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ రాందాస్ అతవాలే, న్యూఢిల్లీ పార్ల మెంట్ సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి హర్షవర్ధన్, అహ్మదాబాద్ (వెస్ట్) పార్లమెంట్ సభ్యుడు కీరిట్ ప్రేమ్ జీ భాయ్, సోలంకితోపాటు వరల్డ్ అచివర్స్ నిర్వాహకులు ఉన్నారు.

## ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్‌కు మహానంది పురస్కారం


రవికుమార్‌ను అభినందిస్తున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 13: హైదరాబాద్ లోని మల్కాజిగిరిలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో గ్రేటర్ వరంగల్ జిల్లా ఏఎంఎస్ 24 టీవీ ఆధ్వ ర్యంలో కాకతీయ మహానంది పురస్కారాల ప్రదా నోత్సవం నిర్వహించారు. ఇందులో కళారంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పసుల రవికుమార్‌కు మహానంది పురస్కారాన్ని ఏఎంఎస్ మేనేజింగ్ డైరెక్టర్ అనుమండ్ల నాగరాజు, వనపర్తి పద్మ అంద జేశారు. ఈ క్రమంలో బుధవారం ఆయనను కరీం నగర్ ఎక్సైజ్ భవన్‌లో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి అభినందించారు. కార్యక్ర మంలో డీఈపీవో శ్రీనివాసరావు, ఎక్సైజ్ అసి స్టెంట్ సూపరింటెండెంట్ తాతాజీ, వేములవాడ ఎక్సైజ్ సర్కిల్ రాము, కానిస్టేబుల్, హెడ్ కానిస్టే బుల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పులి నగేశ్ గౌడ్, సబ్ ఇన్‌స్పెక్టర్ల యూనియన్ నాయకులు కిషన్, సుధాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

చొప్పదండి, డిసెంబర్13: పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర-మణికంఠ ఆలయ అభివృద్ధికి మండ లంలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన మూల మణిశంకర్ రెడ్డి, చంద్రారెడ్డి రూ. 5,116 అందిం చారు. ఆలయంలో బుధవారం ఉదయం ప్రధాన అర్చకుడు చరణాచార్యులు అయ్యప్ప స్వామికి ఫలాభిషేకం నిర్వహించి పడిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వెంకటేశ్ గౌడ్, అర్చ కుడు చరణాచార్యులు మాట్లాడుతూ, ఆలయ వార్షికోత్సవం జనవరి 7న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి దాతలు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, ఉపా ధ్యక్షులు బొడిగె వెంకన్న, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, ఎన్నం మునీందర్, కార్యదర్శి ఉప్పు రాజశేఖర్ రెడ్డి, మేడి మల్లేశం, మాచర్ల శీని వాస్, పిల్లి ధర్మరాజు, సతీశ్ పాల్గొన్నారు.

## ధర్మన్న యాదిలో.. కన్నాపూర్ గ్రామస్తులు

- మహారాష్ట్ర మాజీ ఎంపీ, బీఆర్ఎస్ నేత అస్తమయం
- సంతాపం వ్యక్తం చేసిన గ్రామస్తులు


సాదుల ధర్మన్న (ఫైల్)

శంకరపట్నం, డిసెంబర్ 13: షోలాపూర్ మాజీ ఎంపీ, మహారాష్ట్ర బీఆర్ఎస్ నేత సాదుల ధర్మన్న(81) మృతి చెందడంతో శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామస్తులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కన్నాపూర్ గ్రామస్తులు తెలిపిన వివ రాల ప్రకారం.. మహారాష్ట్రలోని షోలాపూర్ మాజీ ఎంపీ సాదుల ధర్మన్న బుధవారం అనారోగ్యంతో కన్నుమూశారు. ధర్మన్న శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో జన్మించారు. అయితే అప్పటికే వారి పూర్వీకులు బతుకు దెరువు కోసం మహారాష్ట్రకు వెళ్లగా, ధర్మన్న కుటుంబం కూడా అక్కడే స్థిరప డింది. ధర్మన్న షోలాపూర్‌లో చేనేత రంగ కంపెనీ స్థాపించి, అంచెలంచెలుగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీలో చేరి సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందారు. అనంతరం షోలాపూర్ ఎంపీగా గెలుపొంది రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. మూడేండ్ల క్రితం చివరిసారిగా కన్నాపూర్‌కు వచ్చారని, గ్రామం లోని దేవాలయాలు, పాఠశాలలకు విరాళాలు ఇచ్చి అభివృద్ధి పనులకు చేయూ తనిచ్చినట్లు మాజీ సర్పంచ్ సదానందం తెలిపారు.

**కేసీఆర్ అంటే ఎనలేని అభిమానం..**

సాదుల ధర్మన్న షోలాపూర్ నుంచి ఎంపీగా గెలుపొందారు. అంతకుముందు షోలాపూర్ మేయర్‌గా సేవలందించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీ ఆర్‌కు ధర్మన్న ప్రత్యేక అభిమాని. బీఆర్ఎస్ మహారాష్ట్రలో విస్తరించడంతో మరో ఆలోచన లేకుండా ఆయన కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. అక్కడ బీఆ ర్ఎస్ విస్తరణకు ఎంతగానో కృషి చేశారు. కేసీఆర్ మహారాష్ట్రకు వెళ్లిన సంద ర్భంలో ధర్మన్న ఆయనను తన ఇంటికి ఆహ్వానించగా, ఆతిథ్యం స్వీకరించారు. చేనేత కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగిన ధర్మన్న గతాన్ని కన్నా పూర్ ప్రజలు గుర్తు చేసుకున్నారు.

## బీఫార్మసీ ఫలితాల విడుదల

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 13: శాతవాహన యూనివర్సిటీ పరిధిలో బీఫా ర్మసీ ఫలితాలు విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్‌లో నిర్వ హించిన మొదటి సంవత్సరం పరీక్షలకు సంబంధించిన ఫలితాలు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని వివరించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

చొప్పదండి, డిసెంబర్ 13: పట్టణానికి చెందిన మాచర్ల హనుమంతు మృతి చెందగా, మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సందర్శించి నివాళుల ర్పించారు. బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్ర శేఖర్ గౌడ్, కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు, కృష్ణ, మహేశ్, రావన్ తదితరులున్నారు.

## తపాలా ఉద్యోగుల సమ్మె

చొప్పదండి, డిసెంబర్ 13: జీడీఎస్ఎన్ఎఫ్ పీఈ ఫెడరేషన్ కేంద్ర సంఘం పిలుపు మేరకు బుధవారం చొప్పదండి సబ్ ఆఫీసులో పని చేస్తున్న 15 గ్రామీణ తపాలా కార్యాలయాలు, సబ్ ఆఫీస్ కార్యాలయ జీడీఎస్ ఉద్యోగులు సమ్మె చేపట్టారు. కార్యక్రమంలో దొంత లక్ష్మణ్, కోడూరి రాజశేఖర్, దామెర రోహిత్ రెడ్డి, భీమనాతిని సుధాకర్, మహేశ్వర చారి, రాజ్‌కుమార్, గాజుల సుదీప్త, లావణ్య, శైలజ, వంశీ, లవన్ కుమార్, తిరుపతి పాల్గొన్నారు.

## 'ఫీజులపై ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి'

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 13 : రాష్ట్రంలోని ప్రైవేట్ యూనివర్సిటీల్లో ఫీజులు, వసతులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయా లని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, తిరుపతి కోరారు. కొన్ని ప్రైవేట్ యూనివర్సిటీలు సరైన వసతులు లేకుండా నడుస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

## కరపత్రం ఆవిష్కరణ

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 13 : జిల్లా కేంద్రంలోని దేవుళ్లపల్లి శ్రీరామ సహిత పంచముఖ హనుమదీశ్వర దివ్య క్షేత్రంలో జనవరి ఒకటిన ప్రముఖ జ్యోతిష్య వాస్తు ఆగమ శాస్త్ర పండితుడు నమిలకొండ రమణాచార్య స్వామి ఆధ్వర్యంలో సహస్ర కలశాభిషేకం నిర్వహిస్తున్నారు. కాగా, కార్యక్రమానికి సంబంధించిన కర పత్రాన్ని బుధవారం ఆలయంలో ఆవిష్కరించారు. ఆలయ అర్చకుడు కూర్మాచలం రామాచార్యులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు కంకణాల భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవసాని కిరణ్‌కుమార్ రెడ్డి, కోశాధికారి జితేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు రామకృష్ణారెడ్డి, రాజిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ మాజీ కార్యదర్శి మృతి తీరనిలోటు

కొత్తపల్లి, డిసెంబర్ 13: గ్రంథాలయాలకు విశిష్ట సేవలందించిన కరీంనగర్ జిల్లా మాజీ కార్యదర్శి కోరుకంటి దామోదర్‌రావు మృతి తీరని లోటని సీనియర్ సిటిజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు సముద్రాల జనార్దన్‌రావు పేర్కొన్నారు. నగ రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో బుధవారం దామోదర్‌రావు సంతాప సభ నిర్వహించారు. ముదుగంటి సుధాకర్‌రెడ్డి, సనత్‌కుమార్, వెంక టేశ్వర్‌రావు, ఆత్మచరణ్‌రావు, వాల అమరేందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.